భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

అయ్యప్ప పడిపూజలో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 9 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. సీతాఫల్‌మండి డివిజన్ నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం కార్పొరేటర్ హేమ ఆధ్వర్యంలో 17వ అయ్యప్ప పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్పొరేటర్ హేమ తన కుటుంబసభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. భక్తులు, మాలధారుల అయ్యప్ప నామ స్మరణలతో ఆప్రాంతమంతా మారుమోగింది. అయ్యప్ప మాలధారులు ఆలపించిన భక్తి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు సాయిబాబా, నాయకులు కరాటే రాజు, దుర్గా ప్రసాద్, సాయికుమార్, గడ్డం అశోక్, సాయికిరణ్, శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పెయింటింగ్

పాఠశాలలో పెయింట్ వేస్తున్న ఇగ్నైట్ కంపెనీ ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 9 : అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎంవీ ఫౌండేషన్, ఇగ్నైట్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం పెయింటింగ్ వేశారు. కార్యక్రమంలో ఇగ్నైట్ కంపెనీ ఉద్యోగులు వెంకటస్వామి, స్వప్నిక, శ్రీనివాస్, భారతీ, శ్యామ్, సందీప్, భగ్య, సాయి తేజ, జయక్రిష్ణ, జగదీశ్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, సువర్ణ, సుమలత, లావణ్య, భాగ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

పెన్షన్‌పురా బస్తీవాసులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు శంకర్‌రావు, రోహన్

బొల్లారం, డిసెంబర్ 9 : రోహిణి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు గ్రహీత, ప్రముఖ వైద్యులు లయన్. కేఎస్ శంకర్‌రావు శనివారం బొల్లారం పెన్షన్‌పురా బస్తీవాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలను ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. అనంతరం వైద్యులు రోహన్, వరుణ్‌తో కలిసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి వ్రతాలు



కవాడిగూడ, డిసెంబర్ 9: ముదిరాజ్ ముషీరాబాద్ నియోజకవర్గ సంఘం చైర్మన్ డి. శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో బోలక్‌పూర్ దేవుని తోట లోని భవానీ శంకర ఆలయం ప్రాంగణంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. సంఘం చైర్మన్ డి.శివముదిరాజ్, అధ్యక్షుడు సదా, కమిటీ నాయకులు కృష్ణ, నాగరాజు, కిట్టూ, కేశవ్, గిరి, వెంకటేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉచిత రవాణా సౌకర్యాన్ని

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి

మీడియాతో మాట్లాడుతున్న నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి

మారేడ్‌పల్లి, డిసెంబర్ 9: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరూ ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి అన్నారు. సికింద్రాబాద్ జూబ్లీబస్టాండ్ ఆవరణలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం(మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం)ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి నార్త్ జోన్ డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చలన శక్తి ద్వారా మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా స్వేచ్ఛగా ఎదిగే అవకాశం ఉందన్నారు. ముందుగా జూబ్లీ బస్టాండ్‌లోని మూడో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఉంచిన యాదగిరిగుట్ట బస్సును జెండా ఊపి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి వెన్నెల, ఆర్టీసీ అధికారులు సాయిరాం, రవీందర్‌నాయక్, యశస్విని, డిపో మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా..

- కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్
- గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతిగృహ విద్యార్థుల క్రీడాపోటీలు ప్రారంభం

బోయిన్‌పల్లిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహ బాలబాలికల క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్, క్రీడాకారులు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 9: క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ క్రీడాకారులకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ బోయిన్‌పల్లి లోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9 జిల్లాల జోనల్ లెవల్ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహ బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారమ్స్ పోటీలను ఆయన కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, తెలంగాణ ఫిస్టబాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మధుకర్‌నాయక్ మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంచుతాయన్నారు. భవిష్యత్‌లో కంటోన్మెంట్ ప్రాంతంలోని క్రీడా ప్రాంగణాలపై దృష్టిపెట్టి జాతీయ స్థాయి క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దుతానన్నారు. క్రీడల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన సుమారు 800 మంది బాలబాలికలు, 60 మంది వ్యాయమ ఉపాధ్యాయులు, కోచ్‌లు పాల్గొన్నారని తెలంగాణ గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ పోటీలు సోమవారం ఉదయం ముగియనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో గిరిజనశాఖ క్రీడల అధికారి జ్యోతి, సీఎంఆర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్, మేడ్చల్ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ సుధీర్, క్రీడల ఆర్గనైజర్ బాలూనాయక్, గోపాల్, సతీశ్, రవి, మునిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నిర్విరామ సంగీతోత్సవాలు

పురస్కార గ్రహీతలతో దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పాలకుర్తి మధుసూదనరావు తదితరులు

ముషీరాబాద్, డిసెంబర్ 9: సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో సంగీత స్వరధార పేరిట 12 గంటల నిర్విరామ సంగీతోత్సవాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు గాయనీగాయకులు పాల్గొని అలనాటి మహా నటులు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, గాయకుడు ఘంటసాల మధుర గీతాలను ఆలపించి రంజింపచేశారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పాలకుర్తి మధుసూదనరావు ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ రంగాలలో ఉత్తమ సేవలందిస్తున్న వారికి అక్కినేని, ఎన్టీఆర్, ఘంటసాల స్మారక పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశీ రామరాజు, రామరాజు శ్రీనివాసరావు, సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వికె దుర్గ, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై తీర్మానం చేయాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 9 : తెలంగాణలో కులగణనపై క్యాబినెట్ తీర్మానం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సమితి కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేక మైన బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. కులగణన నిర్వహించడానికి క్యాబినెట్‌లో తీర్మానం చేసి బీహార్ రాష్ట్రం వలే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకకు 42 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ ఫెడరేషన్లు కార్పొరేషన్లకు పాలక మండలిలను ఏర్పాటు చేసి బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో సమితి గ్రేటర్ హైదరాబాద మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, కన్వీనర్ మారేపల్లి లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న, బీసీ నాయకురాలు జయంతి, దుర్గేశ్, శ్రీలత, బైద్యనాథ్, నర్సింహులు యాదవ్, అనికేత్, కృష్ణ, బలరాం పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

సీతాఫల్‌మండి చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, డిసెంబర్ 9: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను సికింద్రాబాద్‌లో శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సీతాఫల్‌మండి చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు ఆదం సంతోష్‌కుమార్ కేక్ కట్ చేశారు. పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ వెంకటేశ్వర్‌రావు, అనిల్‌కుమార్, చక్రధర్, రాజేందర్, బబ్లూ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో...

అడ్డగుట్ట : కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజులు వేడుకలను ఆ పార్టీ నాయకులు అడ్డగుట్ట రియో

రియో పాయింట్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఆదం సంతోష్‌కుమార్, సృజన్

పాయింట్ హోటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఆదం సంతోష్‌కుమార్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గణేశ్, నాయకులు గంటా రాజుసాగర్, తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో..

మారేడ్‌పల్లి : మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నాయకుడు నందికంటి రవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్, అల్లాడి గౌరిశంకర్, బాబురావు, నందికంటి రవి, ఆర్‌డీ నాగేశ్, వెంకటేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజార్‌లో విద్యార్థులకు కేక్ పంచిపెడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు